క్లుప్తంగా

చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న కిచన్నగారి లక్ష్మారెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి

మీర్‌పేట: రాష్ట్ర అవతరణ సందర్భంగా పీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మీర్‌పేట నందిహిల్స్‌లో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు



నగదు బహుమతి అందజేస్తున్న సయ్యద్ ఇమ్రాన్

మహేశ్వరం: కందుకూరు మండల పరిధిలోని బైరాగిగూడ గ్రామంలో ప్రీమియర్ వాలీబాల్ లీగ్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం 5 జట్లు పాల్గొన్నాయి. విజేతగా టైగర్ జట్టు, రన్నర్‌గా డేంజర్ జట్టు గెలుపొందాయి. ఫైనల్‌లో గెలుపొందిన జట్టుకు సయ్యద్ ఇమ్రాన్ రూ. 21వేలు, రన్నర్ జట్టుకు కట్టెల శ్రీకాంత్ గౌడ్ నగదు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు యండీ దావూద్, స్పాన్సర్ ఎలిమినేటి దేవేందర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు మైసయ్య, శివ ప్రసాద్ గౌడ్, ఎంపైర్లు గుర్విభగవాన్, పి నాగార్జున్ పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు



ఎరువులను పరిశీలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్

మహేశ్వరం: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కందుకూరు, రాచులూరు, గుమ్మడవెల్లి గోదాముల్లో డీఏపీ, యూరియా, 20:20 కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని కొనుగోలు చేసి సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు సహకార సంఘం చైర్మన్ దేవరంశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన రైతులతో కలిసి గోదాముల్లోని ఎరువులను పరిశీలించారు. డీఏపీ బస్తా ధర రూ.1,350లు, 20:20 కాంప్లెక్స్ బస్తా ధర రూ.267లకు విక్రయించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సాదా పాండు రంగారెడ్డి, పోట్టి ఆనంద్, సురసాని సురేందర్‌రెడ్డి, లక్ష్మీ నర్సింహారెడ్డి, దేశం కృష్ణారెడ్డి, సుదర్శన్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్‌ల్లో కూరగాయల ధరలు (కిలో.. రూపాయల్లో) టమాట లోకల్ 23, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 50, కాకర 38, బీర 35, క్యాలీఫ్లవర్18, క్యాబేజీ 17, క్యారెట్ 40. దొండ 18, ఆలు 31, ఉల్లి 27, గోకర 45, దోస 23, సొర 11, పొట్ల 15, అరటి 11, చిక్కుడు 75, అర్వి 40, మునగ 45, చిలగడదుంప 65, బీట్‌రూట్ 65, కీర 23, ఫ్రెంచ్ బీన్స్ 105, కాప్సికమ్ 45. ఈ ధరలు సోమవారం 9 గంటల వరకు మాత్రమే అమల్లో ఉంటాయి.

మహేందర్‌కు డాక్టరేట్

మొయినాబాద్‌రూరల్: చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో హర్షనపెల్లి మహేందర్‌కు డాక్టరేట్ లభించింది. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలో గల ఆ యూనివర్సిటీలో భౌతిక శాస్త్ర విభాగంలో సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పాలిమార్ మెటల్ కాంప్లెక్స్ హైబ్రిడ్ ఫొటో క్యాటలిస్ట్ ఫర్ డిగ్రిటేషన్ ఆఫ్ ఆర్గనిక్ పొల్యూటాన్స్ అనే అంశంపై ప్రొఫెసర్ దోమల సురేశ్ పర్యవేక్షణలో హర్షనపెల్లి మహేందర్‌రావు పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనను పరిశీలించిన యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ క్రిష్టఫర్ మహేందర్‌ను అభినందించి డాక్టరేట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్, జగదీశ్వర్, సుందర్‌రామ్, రాజు,రాంబాబు పాల్గొన్నారు.



మీర్‌పేట: అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా రెడ్డి



హుడాకాంప్లెక్స్: అంబేడ్కర్‌నగర్‌లో వేడుకలో పాల్గొన్న ఆర్ గోపాల్



పహాడీషరీఫ్: జెండా ఆవిష్కరించిన కమిషనర్ వాణిరెడ్డి, చైర్మన్ అబ్దుల్లా సాది

ఘనంగా అవతరణ దినోత్సవం

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వాడవాడలా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు జాతీయజెండా ఆవిష్కరించారు. మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మీర్‌పేటలోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం చందన చెరువు వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద, బాలాపూర్ చౌరస్తాలోని మహనీయుల విగ్రహాలకు నివాళులు అర్పించారు. మీర్‌పేట పోలీస్ స్టేషన్లో ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్, జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి ఆవిష్కరించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్ఆర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన సోనియాగాంధీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



తుక్కుగూడ: రావిర్యాలలో ఆవిర్భావ వేడుకలో కాంగ్రెస్ నాయకులు



మీర్‌పేట: పోలీస్‌స్టేషన్లో అవతరణ దినోత్సవంలో పాల్గొన్న సీఐ కాశీవిశ్వనాథ్, అధికారులు, సిబ్బంది



తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో



తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నేత అందెల శ్రీరాములుయాదవ్



బడంగ్‌పేట చౌరస్తాలో జాతీయజెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ శ్రేణులు



రాఘవనగర్: జెండా ఆవిష్కరించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి, సునీత, అవినాశ్, కొండారెడ్డి తదితరులు



మహేశ్వరం పోలీస్ స్టేషన్లో జెండా ఆవిష్కరించిన సీఐ వెంకటేశ్వర్లు



కందుకూరు: ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఆర్డీఓ సూరజ్ కుమార్



కందుకూరు: పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్



కందుకూరు: జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి భీంభరత్

షాబాద్: అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచిందన్నారు. మిగిలిన పథకాలన్నీ త్వరలో అందరికీ అందుతాయన్నారు. ఆగస్టు 15లోపు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి, ప్రభుత్వ రంగ సంస్థలను విస్తరించి, ఉద్యోగ అవకాశాలు కల్పించి, పేదలను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పామెన భార్గవ్‌రామ్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పెంటారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, పామెన నర్సింహులు, మహిళా అధ్యక్షురాలు అశ్విని, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచ్‌లు తమ్మలి రవీందర్, జనార్దన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బుచ్చయ్య, నాయకులు సుభాశ్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, కిషోర్, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రఫీ, బాలకృష్ణరెడ్డి, గడ్డం చంద్రయ్య, రాహుల్ గుప్తా, గౌరీశ్వర్, గౌతమ్, సంతోష్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, వేణు, రాములు, లోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

ఆమనగల్లు: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ అన్నారు. పట్టణంలోని ఉదయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. కాలనీవాసుల సహకారంతో కౌన్సిలర్ లక్ష్మణ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ రఘు, కాలనీ వాసులు నాగయ్య, వెంకటయ్య, యాదగిరి, గుండాలు, నర్సింహా, సత్తయ్య, వెంకటేశ్, శ్రీకాంత్, శ్రీను, రాజు, విజయ్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

స్టీరింగ్ కమిటీ సమావేశం

వనస్థలిపురం: వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా మార్పులు, చేర్పులు చేసిన బైలాస్‌ను రిజిస్ట్రర్ చేయించడం, అనంతరం నూతన బైలాస్ ప్రకారం కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల నిర్వహణ, ప్రస్తుత స్టీరింగ్ కమిటీని రద్దు చేయడంపై ఏకగ్రీవంగా తీర్మానించారు. బైలాస్ రిజిస్ట్రేషన్ బాధ్యతలను మాజీ ప్రధాన కార్యదర్శి కే.సంజయ్‌కుమార్‌కు అప్పగించడంతో పాటు ఆయనకు సహాయకులుగా నర్సింహారాజు, కొండాచారిని నియమించారు. కార్యక్రమంలో కే.లక్ష్మయ్య, కే.శాంతప్ప, డా.నంద కుమార్, మహాదేవ్, జగదీశ్‌కుమార్, డా.ప్రభాకర్, అశోక్‌కుమార్, అనూప్ కుమార్, అంజన్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులు

హస్తినాపురం: కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని హైకోర్టు రిటైర్డు జడ్జి చంద్రకుమార్ అన్నారు. ప్రపంచ టెలికాం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో సాగర్‌రింగ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఎస్ఎన్‌లో పనిచేసి రిటైర్డ్ అయిన జీ.వెంకటేశ్వర్లును ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఉన్నామని, టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు లేకుంటే జీవితం ఎలా ఉండేదో ఊహించడం కష్టమన్నారు. రైతులు కూడా సమాచార పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం శుభపరిణామని పేర్కొన్నారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీవీఎస్ కిరణ్, బీఎస్ఎన్ఎల్ మాజీ అధికారులు రమేశ్‌బాబు, శరణ్యాచార్యులు పాల్గొన్నారు.

పొదుపు సంఘం వార్షికోత్సవం



వార్షిక మహాసభకు హాజరైన నేతలు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహకార పొదుపు సంఘం 19వ వార్షిక మహాసభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన ఈ సంఘంలో సభ్యులందరు ఆర్థిక క్రమశిక్షణను అవలంభించడం హర్షణీయమన్నారు. ఆర్థిక అవసరాల కోసం ప్రైవేట్ ఫైనాన్స్‌లను ఆశ్రయించి ఇబ్బందులు పడకుండా, ప్రతి నెల కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారన్నారు. ఈ సొమ్మును తమ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికబద్ధంగా ఉపయోగించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మస్న రవికుమార్, 18వ వార్డు కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు కొంపల్లి తిరుపతయ్య, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భీమనపల్లి వెంకటేశ్, కోశాధికారి శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు పల్లాటి సంగీత, గుద్దెటి భిక్షపతి, పున్న విష్ణు, ఆంజనేయులు, పాలాది శ్రీనివాస్, నామని కృష్ణ, పుప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అహ్మద్ ఖాద్రి, ఏఆర్ఓ పంకజ

ఎల్‌బీనగర్: ఈ నెల 4న మల్కాజిగిరి పార్లమెంట్ ఎల్‌బీనగర్ సెగ్మెంట్ ఓట్ల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎల్‌బీనగర్ సెగ్మెంట్ ఏఆర్ఓ పంకజ తెలిపారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో లెక్కింపు కేంద్రాన్ని ఆదివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌంటింగ్‌కు మూడంచెల భద్రత ఉంటుందన్నారు. సెగ్మెంట్లో మొత్తం 571 బూత్‌లు ఉండగా ఓట్ల లెక్కింపు కోసం 28 టేబుళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి టేబుల్‌కు సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, అబ్జర్వర్ ఉంటారని, 21 రౌండ్లలో ఓట్ల లెక్కిపు పూర్తవుతుందని పేర్కొన్నారు. కౌంటింగ్ హాల్‌లో 24 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఇప్పటికే ఓట్ల లెక్కింపు సిబ్బందికి రెండుసార్లు శిక్షణ ఇచ్చామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని పేర్కొన్నారు. లెక్కింపు ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకుడు అహ్మద్ ఖాద్రీ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.